APTEL/25/A2843

# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 28    ప్రకాశం, బుధవారం 22- 10 - 2025    పేజీలు : 4    వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్ర కాశం జిల్లా...** మార్కాపురం పట్టణం. పోలీసు అమరవీరుల త్యాగాలు వెంకట పోలీసు అమరవీరులత్యాగాలు వెలకట్టలేనివి- మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి ఈరోజు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి , పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసులు మరియు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని పోలీస్ అమరవీరుల సేవలను కొనియాడారు. ఈ ర్యాలీ మార్కాపురం పట్టణం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం నుండి దోర్నాల బస్టాండ్, అమ్మవారి శాల, గడియార స్తంభం సెంటర్ మీదుగా కంభం బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి , మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేని రాజకీయ నాయకులు పోలీసులు మరియు ఇతర అధికారుల సమన్వయంతోనే ప్రజలకు మంచి పాలన అందించగలమని శాంతి భద్రతల విషయంలో పోలీసుల కృషి ఎంతో దాగి ఉందని పోలీస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ , మార్కాపురం డిఎస్పి నాగరాజు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

## 24న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు




**వలేటివారీపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలం లోని మాలకొండ లో వేం చేసిఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లో శుక్రవారం ఉదయం గం 08.00 లకు కొండపైన గల కల్యాణ మండపం దేవస్థానం లో హుండీలను తెరచి భక్తులచే సమర్పించ బడిన కానుకలు, మొక్కుబడులను లెక్కించుటకు కార్యక్రమము దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి , సదరు దేవస్థానకార్యనిర్వహణాధికారి , మీడియా మిత్రుల సమక్షములో జరుగుతుందని ఈవోచంద్రశేఖర్ తెలియజేశారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్బన్ సీఐ సురేష్ కుమార్ , రూరల్ %ఎఱ% రామకోటయ్య ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సమస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలం అర్బన్ సీఐ సురేష్ కుమార్, రూరల్ సీఐ రామకోటయ్య, మరియు గిద్దలూరు ఎస్సై జిలాని, రాచర్ల మండలం ఎస్ఐ కోటేశ్వరరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు....

## నాదేండ్ల రంగయ్య వర్ధంతి కార్యక్రమంలో.. దారపనేని



**పామూరు, అక్టోబర్ 21, క్రైం కౌంటర్** కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని రంగయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు సోదరుడు బురగ వెంకట రామయ్య, కుమారుడు దేవి ప్రసాద్, కుమార్తెలు యం లక్ష్మి దేవి,బి శ్రీ లక్ష్మీ, యం రాజేశ్వరి, కుమారులు నాదేండ్ల రమేష్,నాదేండ్ల రవికుమార్, మనవళ్లు, మనవరాళ్లు,యం మనోజ్,యం నిఖిల్, బి వెంకటేష్,బి ఉషశ్రీ,మందలాపు తిరుపతి నాయుడు,ముడియాల మురళి కృష్ణా రెడ్డి, మాగంటి సిద్ధయ్య, శివారెడ్డి, వేమూరి నవీన్,నాదేండ్ల రవితేజ,ఉండేలా సుబ్బారెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటీ వెంకట సుబ్బయ్య,కౌలూరి ఖాజా రహంతుల్లా,యరశింగ్ రాయుడు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కుప్పకూలిన చెట్టు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ముత్యాలగుంట పార్కు సమీపంలో ఉన్న రోడ్డుపై మంగళవారం తురాయి చెట్టు కూకటి వ్రేళ్లతో సహా పెకిలించు కుని రోడ్డు పైన మంగళవారం కుప్పకూలి%శీ%ది. ఈ వైపున వాహనచోదకులు, పాద చారులు రాకపోకలను చేయనందున పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ వైపున కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచాయి.

## హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ, నిర్మూలించడంలో సమిష్టిగా అందరూ కృషి చేయాలి









**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా....** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ, నిర్మూలించడంలో సమిష్టిగా అందరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ వ్యాధి బారిన పడకుండా ప్రజలు చైతన్య చేయవలసిన ఆవశ్యకత ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ఆధ్వర్యంలో అద్దంకి టొబాకో గ్రేడింగ్ మహిళలకు, కొరిశపాడు మండలం రావినూతలన్నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యార్థిని విద్యార్థులకు, నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో మండలంలోని వివోలకుఅవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలై మీ అమూల్యమైన జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు నాగులప్పలపాడు వెలుగు డిఆర్డిఏ ఏపిఎం బత్తుల సురేంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కొరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన తగు సూచన సలహాలు కొరకు 1097 టోల్ ఫ్రీ ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్న ఈ కార్యక్రమంలో నాగులప్పలపాడు అద్దంకి కొరిసపాడు హెల్ప్ టి ఐ అవుట్రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి, టి దుర్గా భవాని పాఠశాల సిబ్బంది డిఆర్డిఏ వెలుగు సిబ్బంది పీలు పాల్గొన్నారు....

## ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా



కొయ్యూరు, అక్టోబరు 21 : ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏనుగురాయి సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి కొయ్యూరు ఎస్ఐ కిశోర్‌వర్మ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కృష్ణాదేవిపేటకు చెందిన రీమాల కల్యాణ చక్రవర్తి అలియాస్ చిన్న(28).. మారే అప్పారావు, కొండబాబుతో కలిసి ఎర్రబందలు వెళ్లే ఘాట్ రోడ్డులో పొయ్యిలో పుల్లల కోసం ఆటోలో మంగళవారం మధ్యాహ్నం వెళ్లారు. పుల్లలు సేకరించి ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. ఘాట్ రోడ్డులో ఏనుగురాయి సమీపానికి వచ్చే సరికి ఆటో బోల్తా పడింది. చిన్న తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, అప్పారావు, కొండబాబులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. చిన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. అయితే క్షతగాత్రుల్లో అప్పారావు పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్య వర్గాల సమాచారం.

## సమాజ రక్షణలో పోలీసుల పాత్ర కీలకం పార్వతీపురంలో పోలీసు అమరవీరుల దినోత్సవం

బెలగాం, అక్టోబరు21: సమాజ రక్షణ, అంతర్గత భద్రతలో పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ రుల స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి.. అమరులైన వారి సేవలు ఎప్పటికీ మరువలేమని ఎస్పీ కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు బలగాలు విశేష సేవలందిస్తున్నాయన్నారు. వారి త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ.. అహర్నిశలు శ్రమించే వారిని గౌరవించడం అందరి బాధ్యత అని తెలిపారు. పోలీస్ శాఖ పనితీరు, ప్రభుత్వ సహకారాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రశం సించారు. అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరులైన పోలీసు కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, ఏఎస్పీ అంకితా సురాన, పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డీఎస్పీ




థామస్ రెడ్డి, సీఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోన త్రిముఖ దుర్గమ్మ “ను దర్శించండి

## పర్యటకులకు దైవాత్మిక ప్రదేశం .. భైరవకోన







**పాముూరు/సి ఎస్ పురం,అక్టోబర్ 21, క్రైం కౌంటర్** కార్తీక మాసంలో బ్రహ్మ,విష్ణువు, మహేశ్వరుడు కలిసి ఉన్న ఆలయం మన తెలుగు రాష్ట్రంలో ఒకే గుహలో చెక్కిన 9 ఆలయాలు ప్రకాశం జిల్లా సి.యస్. పురం మండలం (చంద్రశేఖరపురం )ఆ మండలంలో అంబవరం కొత్తపల్లి వున్నది. అందాలకి ఆటపట్టు, అద్భుతాలకు నెలవైన లోయ భైరవకోన. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దులలో వున్నదీ ప్రదేశం.ప్రకాశంజిల్లా ముఖ్యపట్టణమైన ఒంగోలుకు 150 కి.మీ.ల దూరంలో వున్నది అంబవరం కొత్తపల్లి. అంబవరం కొత్తపల్లి మరియు సి.యస్. పురం దాకా బస్సులున్నాయి. అక్కడనుండీ ప్రైవేటు వాహనాల్లో ఇక్కడికి చేరుకోవాలి. సమయాభావం వున్నవారు ముందు నుంచి వారు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో వెళ్ళివస్తే మంచిది. ఈ ప్రాంతమంతా నల్లమల అడవులు వ్యాపించి వున్నాయి. అడవుల అద్భుత సౌందర్యమేకాదు..7, 8 శతాబ్దాలలో పల్లవ రాజుల సమయంలో నిర్మింపబడిన అందాల ఆలయాలు కూడా చూపరుల మనసులు దోచుకుంటాయి. ఇవే కాకుండా ఇక్కడవున్న మిగతా విశేషాలేమిటంటే ఈ కోనలో కారు దిగగానే కనిపించేది పెద్ద ఆంజనేయస్వామి విగ్రహం. ఆయన పక్కనుంచే వున్న దోవలో లోపలకి వెళ్తే 200 మీటర్ల ఎత్తునుంచి దూకే జలపాతం. జలపాతంలో నీరు వున్నా వేసవికాలంలో నీరు అతి తక్కువగా వుంటుంది. కొండలమీద నుంచి కారే ఆ అతి తక్కువ నీరు కింద నిర్మింపబడ్డ పెద్ద సిమెంటు టబ్లలో చేరుతాయి. వచ్చినవారందరూ అక్కడ స్నానం చేస్తున్నారు. ఈ జల ప్రవాహం తను పయనించే దోవలో వున్న వివిధ వైద్య మూలికలను ఒరుసుకుని ప్రవహించటంతో ఆ నీటిలో స్నానం చేసినవారికి అనేక రుగ్మతల నుంచి విముక్తి లభిస్తుందని ఇక్కడివారి నమ్మకం. అందుకే నీరు ఎంత తక్కువ వున్నా వచ్చిన వారిలో చాలామంది స్నానం చేస్తుంటారు.ఇక్కడి ఇంకొక విశేషం నిత్యాన్నదానం. జలపాతం దగ్గరకెళ్ళే దోవలోనే కుడివైపు నిత్యాన్నదానశాల వుంది. ఇక్కడ మధ్యాహ్నం, రాత్రి వచ్చినవారందరికీ భోజనం పెడతారు. ఈ దోవలోనే ఎడమవైపు దేవస్థానం వారివే రెండు కాటేజ్ లు వున్నాయి. మరీ అవసరమైతే అక్కడ వుండవచ్చు. ఆ మొదట్లోనే టీ షాపు వున్నది. ఇవి తప్పితే ఈ ప్రాంతంలో ఇంకేమీ దొరకవు. అడవులూ, జలపాతమే కాదు సుమండీ..వాటిని మించిన సుందర దృశ్యమాలిక కావాలంటే మీరు కారాపిన చోటికి రండి. అక్కడ ఎదురుగా ఒక వంతెన, కొంచెం ఎడమవైపు వెళ్తే ఇంకో వంతెన వస్తుంది. వీటిలో దేనిమీదయినా బయల్దేరండి. మీరే ఊపిరి బిగబట్టి మరీ చూస్తారాసుందర దృశ్యాలని.. ఒకే కొండరాతిలో చెక్కిన తొమ్మిది గుహాలయాలు. అన్నీ శివాలయాలు. అవి శశినాగ, రుద్రేశ్వర, విశ్వేశ్వర, నగరికేశ్వర, భార్గేశ్వర, రామేశ్వర, మల్లికార్జున, పక్షమాలిక లింగ. గుహలంటే మరీ లోతుగా వుండవు. మనం లోపలకు వెళ్ళక్కరలేకుండానే దైవ దర్శనం చేసుకోవచ్చు. ఆ గుహాలయాల వెలుపల అందమైన శిలా మూర్తులు. భారత దేశంలో ఎక్కడా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఒకే చోట పూజించే ఆలయాలు వున్నట్లు లేదు. కానీ ఇక్కడ మాత్రం, త్రిమూర్తులు ఒకే చోట కొలువై వున్నారు. శివుని కోసం చెక్కిన ఈ గుహాలయాలలో శివుడు మధ్యన గర్భగుడిలో లింగరూపుడై పూజలందుకుంటుంటే, ఆలయ ప్రవేశ గోడమీద బ్రహ్మ, విష్ణువుల విగ్రహాలు చెక్కి వున్నాయి. ప్రతి ఆలయానికి ముందు ఎడమవైపు విఘ్నేశ్వరుడు, కుడివైపు ఆలయం చెక్కిన శిల్పి (పూజారిగారు చెప్పారు..ముందు మేము కుబేరుడనుకున్నాము), విగ్రహాలుంటాయి. ఈ ఆలయాలన్నీ ఒకే శిల్పి చేత చెక్కబడటం విశేషం.

ఈ శివాలయాలన్నీ పై వరసలో వుంటే కింద ఆలయంలో త్రిముఖ దుర్గ, ముందు శివలింగం పూజలందుకుంటున్నాయి. ఈ దుర్గ కుడివైపు ముఖం మహాకాళి..నోట్లోంచి జ్వాల వస్తూ వుంటుంది. మధ్యన మహాలక్ష్మి, ప్రసన్నవదన. ఎడమవైపు మహా సరస్వతీదేవి. ఎక్కడా లేనట్లు ఇక్కడ సరస్వతీదేవి అద్దం చూసుకుంటూ వుంటుంది. కారణం అడిగితే పూజారిగారు తన భీకరమైన స్వరూపం భక్తులు చూస్తే తట్టుకోలేరని అలా అద్దం ద్వారా చూస్తే కొంత తీవ్రత తగ్గుతుందని చెప్పారు. నాకు తెలిసి సరస్వతీదేవి సౌందర్యవతి, జ్ఞాన ప్రదాత.. తను ఉగ్ర రూపిణి కాదు అంటే%ౌ%అయితే ఆవిడ తన అలంకరణ చూసుకుంటోంది అనుకోండి అన్నారు.ఇక్కడ నన్ను అమితంగా బాధించినదేమిటంటే..ఆ ఆలయాలు నిర్మింపబడి ఇన్ని వందల సంవత్సరాలయినాయి. ఇదివరకు రోజుల సంగతి మనకి తెలియదు. కనీసం ఇలాంటి కొన్ని ప్రదేశాల చరిత్రలన్నా పరిశోధించి ప్రజలకందజేస్తే, మన గత వైభవం అందరికీ పరిచయం చేసిన వారవుతారుకదా.

పూజారిగారు చెప్పిన ఇంకొన్ని విశేషాలు.

ఈ ప్రాంతంలో కోటి ఒక్క శివలింగాలు, 101 కొలనులు వున్నాయి.

అమ్మవారి ఆలయానికి ఎదురుగా చిన్న కోనేరు మూసి వున్నది హైదరాబాదులో ఇళ్ళల్లో వుండే నీటి సంపుల్లా. కార్తీక పౌర్ణమినాడు చంద్రకిరణాలు ఆ నీటిలోపడి (ఆ రోజు మూత తీస్తారు) ఆ ప్రతిబింబం అమ్మవారిమీద పడుతుందిట. ఆ అద్భుతం చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారుట.పక్కన ఒక గుహలో సొరంగ మార్గం వున్నది. అది ఆనుమనగిరి దాకా వెళ్తుంది. ఆ ఆలయాలన్నీ చెక్కిన శిల్పి సమాధి అక్కడ వుంది.

ఒక కొండమీదకి మెట్లు వున్నాయి. పైన ఏమున్నదంటే దుర్గాలయం అన్నారు. అలసిపోయుండటంతో ఎక్కలేదు. ఇంకో చిన్న కొండమీదకి మెట్లు..లక్ష్మీ, అన్నపూర్ణాలయాలనే బోర్డు కనబడింది. పైకి వెళ్తే చిన్ని గుహ, మనిషి కూర్చుని వెళ్ళాలి లోపలికి.. లోపల 2, 3 కూర్చోవచ్చు. లోపల లక్ష్మీదేవి, అన్నపూర్ణేశ్వరీదేవి చిన్న విగ్రహాలున్నాయి. అక్కడ పూజారిగారు శ్రీ కాశీరెడ్డి నాయనగారి శిష్యులు. ఆయన ఈ ప్రాంతం గురించి చెప్పిన విశేషాలు...

పూర్వం ఈ ప్రాంతాన్ని భైరవుడు అనే రాజు పాలించేవాడు కనుక భైరవకోన అనే పేరు వచ్చిందని కొందరంటారు. పూర్వం మునులు ఇక్కడ భైరవుణ్ణి ప్రసన్నం చేసుకోవటానికి తపస్సు చేశారుకనుక భైరవకోన అనే పేరని ఇంకొందరంటారు. ఏది ఏమైనా, ఈ కోన క్షేత్రపాలకుడు భైరవుడు. ఆయనకో చిన్న ఆలయం వున్నది త్రిముఖ దుర్గాలయానికి ఎదురుగా గట్టుమీద.

పూర్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధిపరచినవారిలో శ్రీ అన్నకావిళ్ళ సుబ్బయ్యతాత అనే ఆయన ముఖ్యులు. ఈయన విగ్రహం ఇక్కడ వున్నది. ఇక్కడ అన్నపూర్ణేశ్వరీమాత కొలువైవుండటానికికూడా ఆయనే కారణం. ఆయన శివ భక్తుడు. శివుడు స్వప్న దర్శనమిచ్చి నిన్ను కరుణిస్తానన్నాడట. కానీ ఎన్నాళ్ళకూ కనికరించలేదుట. అప్పుడాయన అమ్మతో మొరబెట్టుకున్నాడుట. అమ్మ ఆయన ఆర్తి గమనించి అన్నపూర్ణేశ్వరీ రూపాన కనిపించినదట. మరి నిన్ను నేను కరుణిస్తే నాకేమిస్తావని భక్తుడికి పరీక్షపెట్టినదట. అప్పుడా భక్తుడు నాదగ్గరకొచ్చిన వాళ్ళకి నేను మంచి చెయ్యాలి. అలా నాకు వరమివ్వు. నేను బతికున్నంతకాలం నీకు ఏదోవిధంగా నైవేద్యం పెడతానని చెప్పాడుట. ఆయన పరోపకార తత్వాన్ని గ్రహించిన జగజ్జనని ఆయన్ని అనుగ్రహించటమేగాక అన్నపూర్ణాదేవిగా అక్కడే స్థిరపడ్డది.

కాలచక్ర భ్రమణంలో కొంతకాలం మరుగునబడిన ఈ ప్రదేశం తిరిగి 1932లో బయటపడింది. 1949లో శ్రీ కాశీరెడ్డినాయన ద్వారా అందరికీ తెలిసింది. అద్భుతమైన పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చెయ్యటానికి అన్నివిధాలా తగిన ప్రదేశం ఇది. ఇలాంటి అద్భుత క్షేత్రాలను పర్యాటక స్థలాలుగా అభివృద్ధి పరచి, పరిశోధనలు జరిపించి వాటి చరిత్ర ప్రజలకందజేస్తే ఈ కళలకాణాచిలు మన వైభవాన్ని వేనోళ్ళ చాటుతూ ఎల్లకాలమూ నిలచివుంటాయి

కావున కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ భైరవకోన దర్శించుకుని స్వామి వారి కృప కటాక్షం కి పార్డులు కావాలని కోరుతున్నారు.

# గుడ్లూరు హత్యపై సచివాలయంలో సీఎం సమావేశం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,గుడ్లూరు మండలంలో జరిగిన హత్య సచి వాలయంలో సిఎం చంద్ర బాబు సమావేశం మంగళవారం జరిగింది.కేసు బాధితులను పరామర్శించి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పీ.నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# శివ పూజకు వేళాయే!

పార్వతీపురం/గరుగుబిల్లి, అక్టోబరు 21 అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావించే కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈమేరకు జిల్లాలోని వివిధ శివాలయాల్లో భక్తులు పూజలు చేసేందుకు అనువుగా ఏర్పాట్లు చేశారు. వాస్తవంగా కార్తీకంలో నెల రోజుల పాటు శివాలయాలను భక్తులు దర్శించుకుంటారు. సోమవారాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో గుంప, అడ్డాపుశీల, సాలూరులోని పంచముఖేశ్వర ఆలయం, పాచిపెంట మండలంలోని మంచాడవలస గోకర్ణేశ్వర గుహాలయం, పారమ్మకొండ, తదితర చోట్ల కార్తీక పూజలకు సర్వం సిద్ధం చేశారు. పాలకొండ, భామిని, సీతంపేట, తదితర మండలాల్లో ఉన్న శివాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బారికేడ్లు సిద్ధం చేశారు. దీపావళి అమావాస్య తరువాత నుంచి మొదలయ్యే కార్తీకం శివకేశవులకు ప్రీతికరమైన మాసంగా పరిగణిస్తారు.

# ప్రజల రెవిన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించండి! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు మండల రెవెన్యూ అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన రెవిన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, ఎక్కువ రోజులు ప్రజలను ఆఫీసును దగ్గరికి తిప్పుకోకుండా పనులు చేయాలని అధికారులు సూచించారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తెలిపారు.గత ప్రభుత్వంలో రీ సర్వే పేరిట రైతుల భూములను ఒకరి పేరు బదులు వేరొకరి పేర్లు నమోదు కాబడినవని, పొలం కొలతలు తప్పులు తడకగా నమోదు కాబడినవని వీలైనంత త్వరగా వాటిని సరిచేస్తూ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ సర్వేయర్, వీఆర్వోలు, మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి , మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# పోలీసు త్యాగాలు అజరామరం అమరవీరుల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం




ఒంగోలు క్రైం, అక్టోబరు 21 : దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసుల సేవలు త్యాగనిరతికి తార్కాణం అని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చెప్పారు. పోలీసు అమరవీరుల దినం సందర్భంగా జిల్లా పోలీ సు కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటోందన్నారు. విధినిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. జిల్లాలో గత ఏడాది 13 మంది మృతి చెందారని వారి కుటుంబాలకు ప్రతినిత్యం తమ సహకారం ఉంటుందని చెప్పారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ పోలీసుల త్యాగాల వెనుక నిస్వార్థా న్ని గుర్తించాలన్నారు. ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి అ శువులుబాసిన పోలీసు అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఎస్పీ వి.హర్షవర్ధనరాజు మాట్లాడుతూ దే శంలో గత ఏడాది 191 మంది పోలీసుల వి ధినిర్వహణలో అమరులు అయ్యారని అన్నా రు. ఇటీవలే భారత ప్రభుత్వం నేషనల్ పోలీసడేగా అక్టోబరు 21ని ప్రకటించిందని చెప్పారు. అదనపు ఎస్పీ కే నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మేయర్ గంగాడ సుజాత, మాలకార్పొరేషన్ చైర్మన్ పి.విజయకుమార్, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, రవాణాశాఖ ఉప కమిషనర్ ఆర్.సుశీల, డీఎస్పీలు, సీఐలు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం జరిగే సమయంలో భా రీ వర్షం వచ్చినప్పటికీ పోలీసు అమరవీరులకు ఘననివాళులు అర్పించారు.

# సినిమా



## చిరంజీవితో ఉన్న ఈ చంటోడిని గుర్తు పట్టారా?

పై ఫొటోలో మెగాస్టార్ చిరంజీవితో ఉన్న ఈ చంటోడిని గుర్తు పట్టారా? చూస్తుంటే ఇదొక ఫొటో ఫ్రేమ్ లా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలుగు సినిమాలు, వెబ్ సిరీస్ లు, సీరియల్స్ , టీవీ షోల్లో నటిస్తోన్న ఓ ప్రముఖ నటుడి సోషల్ మీడియా అకౌంట్ లో ఈ ఫొటో దర్శనమిచ్చింది. మరి ఈ ఫొటోలో చిరంజీవి పక్కన ఉన్నదెవరో కనిపెట్టారా? అతను ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో బాగా ఫేమస్. వెండితెరతో పాటు బుల్లితెరను ఏలుస్తున్నాడు. హీరోగా, విలన్ గా, సహాయక నటుడిగా, యాంకర్ గా.. ఇలా మల్టీ ట్యాలెంట్ చూపిస్తున్నాడు. ముఖ్యంగా బుల్లితెరపై ఈ నటుడికి ఓ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. చాలా మంది సీరియల్స్ నుంచి సినిమాల్లోకి వెళతారు.. కానీ ఇతను చాలా డిఫరెంట్. ఛైల్డ్ ఆర్టిస్టుగా చిన్నతనంలోనే సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు. నందమూరి బాలకృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాల్లో బాలనటుడిగా నటించాడు. చిన్నప్పుడే తన నటనతో అందరినీ మెప్పించాడు. తన నటనా ప్రతిభకు ఏకంగా నంది పురస్కారం కూడా అందుకున్నాడు. అది కూడా దివంగత సీఎం వైఎస్సార్ చేతుల మీదుగా.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. పలు సినిమాల్లో కథానాయకుడిగా నటించాడు. అయితే ఎందుకోగానీ వర్కవుట్ అవ్వలేదు.దీంతో నిరాశపడకుండా బుల్లితెరకు వచ్చేశాడు. అంతే ఒకే ఒక్క సీరియల్ ఈ నటుడి జీవితాన్ని మార్చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఇంటిల్లి పాదికి దగ్గర చేసింది. ప్రస్తుతం సీరియల్స్ తో పాటు, టీవీ షోలతో బిజీగా ఉంటోన్న అతను మరెవరో కాదు బ్రహ్మముడి ఫేమ్ మానస్ నాగుల పల్లి.ఛైల్డ్ ఆర్టిస్టుగా బాలయ్య నరసింహనాయుడు, మహేష్ బాబు అర్జున్, రవితేజ వీడే సినిమాల్లో నటించాడు మానస్. ఏడో తరగతిలోనే ఓ సినిమాకు బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా నంది అవార్డు కూడా తీసుకున్నాను. ఇక ఆ తర్వాత హీరోగా పలు సినిమాల్లో నటించాడు. ఝలక్, గ్రీన్ సిగ్నల్, కాయ్ రాజా కాయ్, గోలీ సోడా, ప్రేమికుడు, క్షీరసాగర మథనం సినిమాలతో అలరించాడు. ఆ తర్వాత బిగ్‌బాస్ తెలుగు 5వ సీజన్‌లో పాల్గొని గ్రాండ్ ఫినాలే వరకు చేరుకున్నాడు. ఈ షో నుంచి బయటకు రాగానే కోయిలమ్మ, బ్రహ్మముడి సీరియల్స్ తో బుల్లితెర హీరోగా బోలెడంత మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు పలు సీరియల్స్ తో పాటు జబర్దస్త్ షోకు యాంకర్ గానూ వ్యవహరిస్తున్నాడు.





## ఈ పండు పోషకాల నిధి.. రాత్రంతా నానబెట్టి తింటే ఆ సమస్యలు రమ్మన్నా రావండోయ్..

అత్తిపండ్లు (అంజీర్)లో అనేకపోషకాలు దాగున్నాయి.. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇనుము, రాగి అనేవి అంజీర్‌లో లభించే కొన్ని స్థూల.. సూక్ష్మపోషకాలు. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.

ఉదయం ఖాళీ కడుపుతో రాత్రిపూట నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల బరువు తగ్గుతారు. అంజీర్ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. కాబట్టి అవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

ఐరన్ (ఇనుము) లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.

అంజీర్ పండ్లు తినడం వల్ల మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. కాబట్టి మీరు రెగ్యులర్ గా అంజీర్ పండ్లు తినవచ్చు.. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

అత్తి పండ్లలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ కూడా కంట్రోల్ ఉంటుంది..

అంజీర్ పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. అధిక ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

అంతేకాకుండా శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పలు సమస్యలతో పోరాడటంలో సహాయపడుతుంది.

అంజీర్ లోని పోషకాలు గుండె ఆరోగ్యం మెరుగుపడేందుకు సహాయపడతాయి.. ఎముకల ఆరోగ్యం కూడా బలోపేతం అవుతుంది.

ఎలా తీసుకోవాలి..

ప్రతి రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఒక అంజీర్ పండు తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని డైటిషీయన్లు చెబుతున్నారు.

అంతేకాకుండా.. కావాలంటే.. రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవచ్చు.. ఎలా తిన్నా.. డబుల్ ప్రయోజనాలను పొందవచ్చు..



## ఆరోగ్యానికి ఏది మంచిది? ఇలా తెలుసుకోండి!

మాంసాహారం తినడంలో రకరకాల అనుమానాలు. ఒకళ్లు చికెన్ మంచిదంటే.. ఇంకొకళ్లు 'కాదు మటన్ మంచిదం'టారు. చికెన్ బెస్ట్ ప్రొటీన్ ఫుడ్ అని కొందరంటే.. మటన్.. ప్రొటీన్, ఫ్యాట్ బ్యాలెన్స్డ్ ఫుడ్ అని మరికొందరంటారు. అసలు ఈ రెండిటి కంటే చేపలు, రొయ్యలు మేలంటారు ఇంకొందరు. మాంసాహారంపై ఇలా రకరకాల వాదనలు జరుగుతుంటే.. ఇప్పుడు కొత్తగా "మాంసం ఏదైనా.. ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు సైంటిస్టులు. ఏ మాంసమైనా కొలెస్ట్రాల్‌ను పెంచేదే కాబట్టి దానివల్ల గుండె పోటు, గుండె జబ్బులొచ్చే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

చికెన్ %జం% రెడ్ మీట్

చికెన్‌లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. మటన్‌లో ప్రొటీన్‌తో పాటు ఫ్యాట్స్ కూడా ఉ ంటాయి. కొవ్వు తినకూడదు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది అనుకునే వాళ్లు మటన్‌కి బదులు చికెన్‌ను ఎంచుకుంటారు. అయితే కొలెస్ట్రాల్‌తో సంబంధం లేని వాళ్లు మాత్రం మటన్‌ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఇక ఈ రెండు ఆరోగ్యానికి అంత మంచివికావనుకునే వాళ్లు చేపలు, రొయ్యలు తింటుంటారు. అసలు ఈ మూడిట్లో ఏది మంచిది. ఏది చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది అని తెలుసుకునేందుకు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ సంస్థ' ఓ రీసెర్చ్ చేసింది. ఇప్పటి వరకు కొలెస్ట్రాల్‌ను పెంచే మాంసాహారం రెడ్ మీట్ ఒక్కటే అనుకునే వాళ్లు.. కానీ ఈ రీసెర్చ్ ఆ ఆలోచనని పూర్తిగా మార్చేసింది. రెడ్ మీట్, వైట్ మీట్ రెండూ కార్డియోవ్యాస్కులర్ డిసీజెస్‌కు కారణమవుతాయని తేల్చింది. మాంసం ఏదైనా కొలెస్ట్రాల్ మీద ఒకే రకమైన ప్రభావాన్ని చూపుతుదట.

ఎల్‌డీఎల్‌తో ప్రమాదం

నిత్యం మనం తినే ఆహారాల వల్ల మన శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని అందరికీ తెలిసిందే. అందులో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) అని రెండు ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ మన శరీరానికి మేలు చేస్తే, చెడు కొలెస్ట్రాల్ మాత్రం మనకు చేటు చేస్తుంది. పలు అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. ముఖ్యంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ. బరువు కూడా పెరుగుతారు. అయితే ఈ రకమైన 'లో శాచ్యురేటెడ్ ఫ్యాట్స్' రెడ్ మీట్, వైట్ మీట్ రెండింటిలో ఉంటుందని సైంటిస్టులు చెప్తున్నారు.

## 20 బంతుల చితక్కొట్టుడు.. 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదిన టీమిండియా ప్లేయర్..

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరపున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్(%జూాదీ%) నిర్వహించిన %ట%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది.

సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరపున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందువల్ల, 2014 తర్వాత అతనికి భారత వన్డే జట్టులో అవకాశం రాలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని రకాల ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు వృద్ధిమాన్ సాహా. ఇప్పుడు బెంగాల్ అండర్-23 జట్టు కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశాడు.



## గాయంతో టీమిండియాకు దూరం..

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌కు ముందు రిషబ్ పంత్‌కు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఆయన కెప్టెన్‌గా నియమితులవ్వడం గమనార్హం. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌లలో ఇండియా ఏ జట్టుకు నాయకత్వం వహించేందుక సిద్ధమయ్యాడు. భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటన వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన టెస్ట్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్‌ల సిరీస్ కోల్‌కతాలో జరుగుతుంది.దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ 2 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా పంత్..భారత పర్యటనలో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, దక్షిణాఫ్రికా ఇండియా ఏతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు కూడా ఆడుతుంది. రిషబ్ పంత్ ఈ రెండు మ్యాచ్‌లలో ఆడటమే కాకుండా జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించనున్నాడు. అయితే, ఇండియా ఏ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగే రెండు నాలుగు రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు.

గాయం తర్వాత రీఎంట్రీకి రెడీ..గాయం కారణంగా రిషబ్ పంత్ ప్రస్తుతం టీం ఇండియాకు దూరంగా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో అతని కాలికి గాయం అయింది. ఆ గాయం నుంచి కోలుకున్న పంత్ తిరిగి మైదానంలోకి రావడానికి సిద్ధంగా ఉ న్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌లో పంత్ తిరిగి వస్తాడని భావిస్తున్నారు. అందుకే బీసీసీఐ మ్యాచ్ ప్రాక్టీస్ కోసం అతన్ని ఇండియా ఏ జట్టులో చేర్చడమే కాకుండా, అతనికి ఆదేశాన్ని కూడా ఇచ్చింది.దక్షిణాఫ్రికా భారత పర్యటన షెడ్యూల్..

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా పూర్తి స్థాయి సిరీస్‌లో తలపడతాయి. అంటే ఇందులో టెస్ట్ సిరీస్ మాత్రమే కాకుండా వన్డే, టీ20ఐ సిరీస్‌లు కూడా ఉంటాయి. పూర్తి షెడ్యూల్ విడుదలైంది. కోల్‌కతాలో నవంబర్ 18న తొలి టెస్ట్ ముగిసిన తర్వాత, రెండవ టెస్ట్ నవంబర్ 22 నుంచి గౌహతిలో జరుగుతుంది. రెండు టెస్ట్‌ల సిరీస్ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతుంది. ఇది నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో జరుగుతుంది. మొదటి వన్డే రాంచీలో, రెండవ వన్డే రాయ్‌పూర్‌లో, మూడవ వన్డే విశాఖపట్నంలో జరుగుతుంది.పర్యటన ముగింపులో, దక్షిణాఫ్రికా 5 మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్‌ను ఆడుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో, డిసెంబర్ 11న చండీగఢ్‌లో, డిసెంబర్ 14న ధర్మశాలలో, డిసెంబర్ 17న లక్నోలో, డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.